


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 17 అక్టోబరు 2025

పేజీలు 8


# అన్నీ జిమ్మిక్కులే!!



'15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపి చంద్, 20వ డివిజన్ కార్పొరేటర్ భర్త పసుపులేటి శ్రీను వీరిరువురు గురువారం నగరంలోని నాలుగో పారిశుధ్య డివిజన్ కార్మికుల మస్టర్ కేంద్రానికి పరిశీలన నిమ్మిత్తం వెళ్లారు. ఆ డివిజన్‌లో మొత్తం 194 మంది పారిశుధ్య కార్మికులు ఉంటే అందులో సగం మంది వరకు మస్టర్‌కు హాజరు కాలేదు. సగం మంది వరకు కార్మికులు ఎందుకు పనిలోకి రాలేదని అక్కడున్న పారిశుధ్య అధికారులను కార్పొరేటర్లు ప్రశ్నించారు. రోజు పనిలోకి వచ్చేవారని, ఈరోజు ఎందుకో రాలేదని అధికారులు కార్పొరేటర్లకు సమాధానం ఇచ్చారు. అక్కడున్న కార్మికుల హాజరు పట్టిని పరిశీలిస్తే గత వారం రోజులుగా కార్మికులంతా విధుల్లోకి వస్తున్నట్లు ఫుల్ అటెండెన్స్ నమోదు చేసి ఉన్నారు. రోజు ఫుల్ అటెండెన్స్ ఉంటే తాము పరిశీలనకు వచ్చిన రోజు మాత్రమే సగం మంది కార్మికులు ఎందుకు విధులకు రాలేదో అర్థం కాక కార్పొరేటర్లు ఆశ్చర్యానికి గురయ్యారు'

8 లో...

ఒఎంసి పారిశుధ్య కార్మికుల మస్టర్‌లలో 'మాయ'

పనిలోకి రాని కార్మికులకు హాజరు

జేబులు నింపుకుంటున్న అధికారులు

రెండు రకాల మస్టర్‌లు నమోదు చేస్తున్నట్టు విమర్శలు

లక్షల్లో దోచుకుంటున్నారని ఆరోపిస్తున్న కార్పొరేటర్లు



## ప్రధాని మోడీకి స్వాగతం పలికిన షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గురువారం కర్నూల్ పర్యటకు విచ్చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి శ్రీశైలం హెలీప్యాడ్ ఆవరణలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం జరిగిన సభలో షేక్ రియాజ్ పాల్గొన్నారు.





## కోలాహలంగా 'శిద్ధా సుధీర్' జన్మదిన వేడుకలు

ఒంగోలులో అర్ధరాత్రి నుంచే సంబరాలు - యువ నేత కోసం తరలివచ్చిన అభిమానులు

అభిమానులు మధ్య కేక్ కటింగ్ - తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్న శిద్ధా సుధీర్

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, పారిశ్రామికవేత్త, అభిమానులు

చీమకుర్తి హరిహర క్షేత్రంలో శిద్ధా సుధీర్ దంపతులు ప్రత్యేక పూజలు

విస్తృతంగా సేవా కార్యక్రమాలు, మెగా రక్తదాన శిబిరం

8 లో...

## పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. గురువారం బాపట్ల సూర్యలంక బీచ్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కోసం బీచ్ లో ఏర్పాటు చేసిన శాండ్ ఆర్ట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఆర్ట్ ఈ నెల 19వ తేదీ వరకు ప్రదర్శిన కోసం ఉంచడం జరుగు తుందని పర్యాటకులు అందరూ కూడా చూడాలని ఆయన చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 97.52 కోట్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. సూర్యలంక బీచ్ లో టాయిలెట్లు, స్నానపు షవర్లు, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ను, క్లాత్ చేంజ్ రూమ్స్ , పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వారం రోజులు పాటు షాప్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేస్తామని అనిఆయన చెప్పారు. షాప్ ఫెస్టివల్స్ లో కార్యక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన జీఎస్టీ సేవింగ్స్ తో పాటు అదనపు డిస్కౌంట్ లను షాపు యజమాని ప్రజలకు ఇస్తారని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. రామాపురం బీచ్ లో ఇటీవల జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఇలాంటి సంఘట నలు జరగకుండా బీచ్ వద్ద 15 మంది స్విమ్మర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. సముద్ర



మిగతా 6లో



## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

ఆరోగ్యకరమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యం

8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపులో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నవంబరు 7 నుంచి స్వాములకు సద్ది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి చెరుకుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వచ్చేనెల నవంబర్ 7వ తేదీ నుండి 41 రోజులు మాల ధరించిన స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం జరుగుతుందని కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంత బజారులోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన ప్రాంగణంలో గత కొన్ని సంవత్సరాల నుండి మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా కమిటీ సభ్యుల సహకారంతో దాతల యొక్క సహాయ సహకారాలతో మాల ధరించిన స్వాములకు 41 రోజులు సద్ది ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, కమిటీ సభ్యులు ఉయ్యూరు రవీంద్ర, కట్టా శీను, తుళ్లూరు శరత్ బాబు, నాగ గోపి తదితరులు పాల్గొన్నారు.



## ముర్రుబాలు పిల్లలకు పట్టించాలి: సూపర్వైజర్

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు (ముర్రుబాలు)పట్టించాలని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.గురువారం వేమూరు అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసొత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో సూపర్వైజర్ అమృతవానీ మాట్లాడుతూ శిశువులు మరియు చిన్న పిల్లల ఆరోగ్య విషయాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు.తల్లిపాలు పిల్లలకు ఆరు నెలలు నిండే వరకు అందించాలని అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అలవాటు చేయాలన్నారు.బిడ్డ పుట్టిన దగ్గర నుంచి 5 సంవత్సరాల వరకు ప్రతినెల బిడ్డ యొక్క బరువు తూయించి బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాలను అందించాలన్నారు.ఎం ఎస్ కె అనూష మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి ఫోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో గర్భవతులకు సీమంత కార్యక్రమాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు పోషణ పదార్థాల ప్రదర్శనను సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.సమావేశంలో ఉపాధ్యాయులు స్నేహలత సిఆర్పి కీర్తన,వేమూరు సెక్టర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వినియోగదారులకు సేవలందించాలి: తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వినియోగదారులు సంతృప్తి చెందేలా, నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సూచించారు. గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణమండపం సమీపంలో నూతనంగా వైష్ణవి సూపర్ మార్కెట్ ను సాయిబాబా రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.సాయిబాబా మాట్లాడుతూ నిత్యం వందలాదిమంది ప్రజలు అవసరాల నిమిత్తం భట్టిప్రోలు వస్తూ ఉంటారని వారికి అందుబాటులో నాణ్యమైన సరుకులు అందించే విధంగా సూపర్ మార్కెట్ యాజమాన్యం కృషి చేయాలన్నారు. సూపర్ మార్కెట్ ప్రొప్రైటర్ నారపరెడ్డి మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సూపర్ మార్కెట్ ప్రజలకు సేవలందిస్తుందన్నారు. అంతేగాక ఖరీదు చేసిన పైకంలో ఐదు శాతం డిస్కౌంట్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరు మురళి కృష్ణ,మండల మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు,కంభం సుధీర్,కుంచె వెంకటేశ్వరరావు, వేల్పూరి శ్రీనివాసరావు (తాపీ మేస్త్రి) తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పోషకాహార మాసోత్సవాలు




అమృతలూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న పోషక మాసోత్సవాల కార్యక్రమాలు గురువారంతో ముగిసాయి.ఈ సందర్భంగా బోడపాడు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పోషకాహార మహొాత్సవాలలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ముఖ్యంగా మాంసకృతులు విటమిన్లు కలిగిన పోషక పదార్థాలను వాడుకోవాలన్నారు.గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకుని బిడ్డలకు ఆరు నెలల పాటు తల్లిపాలు అందించాలన్నారు.కార్యక్రమంలో గర్భవతులకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ంలో మోపర్రు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

**అమృతలూరు సెక్టార్ పరిధిలో...**

అమృతలూరు సెక్టార్ పరిధిలోని పెదపూడి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవ కార్యక్రమాలు జరిగాయి.ఈ సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషక పదార్థాలైన పాలు,గుడ్లు, ఖర్జూరం చెక్కలు,కందిపప్పు తదితర వస్తువులను గర్భవతులు వాడుకోవాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం పి హెచ్ ఓ మార్తమ్మ, ఏఎన్ఎం రోజా కుమారి,ఎం.ఎల్.హెచ్.పి నిరోష, రత్నకుమారీ,గర్భవతులు పాల్గొన్నారు.

## జిఎస్టీతో పేద మధ్యతరగతి ప్రజలకు మేలు: ఏడుకొండలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపితం చేసే అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలను తీసుకువచ్చాయని అన్నారు. జిఎస్టి తో ధరలు తగ్గించటంతో ప్రజలకు భారం తగ్గిందని ఆయన అన్నారు. జిఎస్టి సంస్కరణలతో నిత్యవసర వస్తువులు, గృహపకరణాల వస్తువులు, ఔష ధాలు, ఉత్పత్తి వస్త్రాలు, ఎలక్ట్రికల్ వస్తువులు తదితర వస్తువులపై నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని ఆయన తెలిపారు. ప్రతి షాపు వద్ద జీఎస్టీ తగ్గింపు ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయి. కావున ప్రజలకు తెలిసే విధంగా షాపుల యాజమాన్యం బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

## వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోనుటకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు అన్నారు. గురువారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సూపర్వైజర్ రజని అధ్యక్షతన జరిగిన ముగింపు పోషక మాసోత్సవాలలో వైఎస్ ఎంపిపి మురాల రాంబాబు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు కిశోరీ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని స్థానికంగా లభించే తృణధాన్యాలు పప్పు ధాన్యాలు పండ్లు కూరగాయలు ఆకుకూరలు పాలు గుడ్లు,చేపలు, మాంసం వంటి వి తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రభుత్వం సూచించిన సమయాలలో అంగన్వాడి కేంద్రాలు తెరచి ఉంచాలన్నారు. అనంతరం అంగన్వాడీలు తయారు చేసిన పోషక పదార్థాలను స్టాల్స్ ను జడ్పిటిసి సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సూపర్వైజర్ లు రజిని పరిశీలించారు. అంగన్వాడీలను అభినందించారు. సమావేశపు హాల్లో ఐసిడిఎస్ లోగోను అంగన్వాడి కార్యకర్తలు ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో కొల్లూరు దోనేపూడి అనంతవరం సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు కల్పన, శిరీష ,రమ్యశ్రీ ,గర్భవతులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహనా ర్యాలీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవగాహనా ర్యాలీలో భాగంగా మార్కాపురం డివిజన్ ఆర్టీవో చందన మాట్లాడుతూ గత నెల 22వ తేదీన కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన స్వూపేర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొని వాటి ప్రాముఖ్యతని క్లుప్తంగా వివరించారు. ముఖ్య అతిధిగా ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ అవగాహనా ర్యాలీ ముఖ్య ఉద్దేశం పేద, బడుగు వర్గాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడం ఏ విధంగా మేలు చేయాలని మోడీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేలు చేశారు. అనంతరం జెండాను ఊపి ర్యాలీని ప్రాంభించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంవీఐ మాధవరవు, ఒంగోలు ఎంవీఐ జి.భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షుడు మార్థాల సుబ్బారెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, సొసైటీబ్యాంక్ చైర్మన్ బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షుడు శెహషా వలి, 11వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్, 2వ వార్డ్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, బీజేపీ పిడతల రమేష్ రెడ్డి మండల, వార్డ్ ఇంచార్జ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉల్లగల్లు పంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పెద ఉల్లగల్లు-1 అంగన్ వాడీ కేంద్రంలో గురువారం పంచాయితీ పోషణ ముగింపు మాసోత్సవం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి రాజేశ్వరి, ఎంఎస్‌కే శిరీషలు మాట్లాడుతూ స్థానికంగా లోకాస్ట్ నో కాస్ట్‌లో దొరికే పోషకాలు ఉండే ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు ఉపయోగించి ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. అంగన్ వాడీ కార్యకర్తలు రాధ, ప్రియ, చైతన్య భారతి, సావిత్రి ప్రసన్న లక్ష్మి, వెంకట రమణ, విజయలక్ష్మి, బాలమ్మ, గాలెమ్మ ల ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన స్టాల్ను ఏర్పాటు చేశారు. పోషకాహారం ప్రాముఖ్యతను అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులకు, బాలింతలకు వివరించారు.



## మోడీకి ధన్యవాదాలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసి కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభ ద్వారా 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఎన్డీఏ ప్రభుత్వానికి ఘనంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కర్నూలులో 2886 కోట్లతో విద్యుత్ ప్రాజెక్టులు, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 2786 కోట్ల పారిశ్రామిక కేంద్రం కడప జిల్లా కొప్పర్తిలో 2136 కోట్ల పారిశ్రామిక కేంద్రం, 677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు, 964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం షీలా నగర్ రోడ్డు, అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేసినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, నాగరాజు, నవీన్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ

అద్దంకి, మేజర్‌న్యూస్:రవాణా శాఖ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో కలవకూరు రోడ్డు నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు రవాణా శాఖ అధికారులు జిఎస్టి అధికారులు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా తహసిల్దార్ శ్రీ చరణ్ జిఎస్టి నియోజకవర్గ నోడల్ అధికారి మల్లికార్జున్ తో పాటు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడు తూ ఒకే దేశం ఒకే పన్ను విధానంతో రాష్ట్ర దేశ ప్రజలం దరికీ జీఎస్టీ తగ్గింపు ఫలాలను అందరూ అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక జీఎస్టీ సవరణ చేశాయని అందరూ ఆనందంతో ఆస్వాదించాలని అన్నారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ నియోజకవర్గ నోడల్ అధికారి బి మల్లికార్జున రావు మాట్లాడుతూ చిన్న మధ్యతరగతి ప్రజలకు, వ్యవసాయదారులకు, రవాణా రం గానికి, అత్యవసర ఔషధాలు వంటి దాదాపు 90 శాతం వస్తువులపై 10 నుండి 18 శాతం జిఎస్టిని తగ్గించి దేశ ప్రజలందరికీ దీపావళి కానుకనిచ్చిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ జిఎస్టి సవరణలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో దూళిపాళ్ల సుబ్బారావు, కె నరేంద్ర, అంక మ్మరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చక్రవర్తి, సురభి రాంబాబు, డి రాజా, తిరుపతయ్య, దస్తగిరి, రాజు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి:డిపిఓ



కొనకనమిట్ల,మేజర్ న్యూస్: పర్యావరణకు నష్టం వాటిల్లుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరావు అన్నారు. గురువారం మండలంలోని తువ్వపాడు గ్రామ పంచాయతీని సందర్శించారు .ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టం పై ఎస్సీ కాలనీలోని ప్రజలకు అవగాహన కలిగించారు. తడి,పొడి చెత్తల ను వేరు వేరుగా సేకరించాలని క్లాప్ మిత్ర లకు సూచనలు చేశారు.ఎస్ డబ్ల్యు పిసి షెడ్ ను మరమ్మత్తులు చేయించి వాడకలోకి తీసుకునిరావాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం నిషేదిద్దాం, గుడ్డ సంచులను వినియోగిద్దాం అంటూ గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించినారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పన్నులు మరియు నాన్ టాక్స్‌కు సంబంధించిన అరియర్ మొత్తం ఈ నేల చివరిలోపు వసూలు చేయాల ని సూచించారు. రక్షిత మంచినీటికి సంబంధించి డైలీ క్లోరినేషన్ చేయించాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని ఆదేశించి వాటర్ టెస్టింగ్ రిపోర్ట్సను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో డి.ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎం.పి.డి.వో జి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఆర్ పద్ధతిపై అవగాహన పెంచుకోవాలి

**– జీజీహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుండె జబ్బుల బారిన పడిన వారిని తక్షణమే కాపాడే సంజీవని సిపిఆర్ పద్దతి అని, ఇంట్లో బయట ఆఫీస్‌లో ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు పిలుపునిచ్చారు. సిపిఆర్ అవరెన్స్ వీక్‌లో భాగంగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ప్రజలకి అవగాహన, లైవ్ డెమో కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిపిఆర్ అవగాహన కోసం స్వయంగా వైద్యులు సిపి ఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డా. ప్రభాకర్, అనస్థీషియా ఇంఛార్జి హెచ్‌వోడి డా. చలపతి, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌వోడి డా. శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ త్రినాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రణీత్, డా. యశోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అర్హత సాధించిన ప్రగతి కళాశాల

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొంది రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి గురువారం తెలియజేశారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఇటీవల జిల్లా స్థాయిలో క్రీడలు అథ్లెటిక్స్ పోటీలలో ప్రగతి జూనియర్ కళాశాలకు చెందిన నరేంద్ర అనే విద్యార్థి 100 మీటర్స్ లో ప్రధాన స్థానం,లాంగ్ జంపులో ద్వితీయ స్థానాన్ని పొంది రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలు అథ్లెటిక్స్ పోటీకి అర్హత సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల పేరును మండలాన్ని జిల్లా స్థాయిలో మాత్రమే కాక రాష్ట్రస్థాయికి అర్హత సాధించి మంచి పేరు తీసుకురావడం పట్ల కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది అభినందించి, ఇంకా ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో కూడా ఉన్నత స్థానం పొందాలని కోరారు.

## భూతలపల్లి వరలక్ష్మీ దశదినకర్మలో కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన మాజీ శాసనసభ్యులు భూతలపల్లి రామసుబ్బారెడ్డి కోడలు భూతలపల్లి వరలక్ష్మి దశదినకర్మ కార్యక్రమం గురువారం కనిగిరిలో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని వరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి, వైసీపీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు వైయం ప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, ముత్యాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# 'బస్ జాతా'ను జయప్రదం చేయండి

**వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ బృందం**




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చా పురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని ఈరోజు ఒంగోలు పట్టణంలో సిపిఐ కార్యాలయం లింగయ్య భవన్ నందు గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగంలో నెలకొంటున్న సమస్యలను పరిష్కారానికై జరిగే బస్సుజాత నవంబర్ రెండో తారీఖున ఒంగోలు పట్టణంలోకి రావడం జరుగుతుంది. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కల్యాణ్ నాయకులు, తాహిద్, ఇర్ఫాజ్, లోకేష్, స్టాలిన్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## 18న ఉచిత కంటి వైద్యశిబిరం

**– టిడిపి నేత మన్నేపల్లి కార్తీక్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 18వ తేది శనివారం ఉదయం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకరకంటి వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకా రంతో కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా గతంలో ఆపరేషన్ చేయించుకున్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు మండల కేంద్రమైన సిఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్, తెలుగుదేశం యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు మండల ప్రజలకు ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ శని వారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రినందు ఆపరేషన్లు చేయిస్తారని మండలంలోని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకో వాలని ఆధార్ కార్డు, ఫోన్‌నెంబర్ తీసుకురావాలని మన్నేపల్లి కార్తీక్ తెలిపారు.

# ఎక్సైజ్ సురక్ష యాప్‌లో స్కాన్ చేసి మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలి:ఎక్సైజ్ సీఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రొహిబి షన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 18 మద్యం షాపులు మరియు ఒక బార్ లో ఏపీ ఎక్సైజ్ సురక్ష ఏపిపిలో స్కాన్ చేసి వారి మద్యం అమ్మకాలు చేయాలని షాపు యజమానులకు చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య సూచనలు జారీ చేశారు. చీమ కుర్తి పట్టణం, మర్రిచెట్లపాలెం గ్రామం లోని మద్యం షాపులు తనిఖీ చేసి సదరు షాపులోని సిబ్బందికి మద్యం సీసాలను ఏపీ ఎక్సైజ్ సురక్ష ఏపిపిలో స్కాన్ చేసే అమ్మకాలు చేసే విధంగా అవగాహన కల్పించారు. వారి చేత ఏపీ ఎక్సైజ్ సురక్ష ఏపిపి లో స్కాన్ అమ్మకాలు జరిపిం చారు. అదే విధంగా మద్యం వినియోగదారులు వారు కొనుగోలు చేసి మద్యం సీసాలను ఏపీ ఎక్సైజ్ సురక్ష ఏపిపి నందు చెక్ చేసుకోవచ్చు తెల్పిడమైనది. అదే విధంగా సదరు మద్యం దుకాణాల నందు ఎంఆర్పి ధరలు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎటువంటి ఎమ్మార్పీ ఉల్లంఘన జరగడం లేదని గుర్తించినట్లు ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య తెలిపారు.

## రామాయపట్నంలో రచ్చబండ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజిల ప్రైవేటీకరణ, డిజిటల్ బుక్ గురించి వివరించారు. గ్రామ కమిటీ అనంతరం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిద్దా సుధీర్ గ్రానైట్ ఫ్యాక్టరీలో రక్తదాన శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రా మికవేత్త శిద్దా సుధీర్ పుట్టిన రోజు సందర్భంగా గుండ్లపల్లి ఫ్యాక్టరీలో మెగాబ్లడ్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 80మంది పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జ్యోతి గ్రానైట్ ఎండి సుధీర్, ఇన్ చార్జి శివరాం, సిబ్బంది, రామ మోహన్-ఆర్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రిమ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 1078 to /2025-26, Dt. 16-10-2025**

| | | 1078 to 1097 / 2025-26 | 1098 to 1200 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 20 | 103 |
| 2. | Total value of works | Rs. 351.90 Lakhs | Rs. 1986.42 Lakhs |
| 3. | Download Start Time | 17.10.2025 @ 4.00 PM | 21.10.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 24.10.2025 @ 4.00 PM | 28.10.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06600

Executive Engineer,
Ongole Municipal Corporation.

# పరిశ్రమల అభివృద్ధితో అన్ని రంగాలు వృద్ధి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

పరిశ్రమలు భాగస్వాముల ప్రేరణ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పరిశ్రమలు పెట్టుబడుల భాగ స్వాముల సదస్సును పురస్కరించుకొని రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం కలెక్టరేట్ లో విడుదల చేశారు. పెట్టుబడిదారుల భాగస్వాముల సదస్సు నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని కలెక్టర్ చెప్పారు. ప్రపంచ స్థాయిలో పెట్టుబడుల దారులను ఆకర్షించేలా విశాఖపట్నంలో పరిశ్రమలకు సంబంధించి సదస్సు జరుగుతుందన్నారు. పరిశ్రమల ఆధునికీకరణ, స్థిరీకరణ, పెట్టుబడిదారులు సంసిద్ధత, తోడ్పాటు, పరిశ్రమల పరిశుభ్రత, పరిశ్రమలలో మొక్కలు నాటడం, పర్యావరణ అనుకూలతలు తదితర అంశాలపై ఈనెల 17 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఏపీఐఐసీ ద్వారా జిల్లాలోని అన్ని పరిశ్రమలలో ఈ సదస్సులు జరుగుతాయన్నారు. ఈనెల 17 నుంచి 21వ తేదీ వరకు పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలు జరుగు తాయన్నారు. ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈనెల 29 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు ఓత్సాహిక పెట్టు బడిదారుల సహకారంతో పరిశ్రమలు అభివృద్ధి చేయ డం. నవంబర్ ఆరో తేదీ నుంచి 15వ తేదీ వరకు పరిశ్రమల ఆధునికీకరణ, స్థిరీ కరణ, మౌలిక సదుపా యాల కల్పన వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పరిశ్రమల అభివృద్ధితో అన్ని రంగాలు వృద్ధి చెందుతా యన్నారు. చైతన్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఏపీఐఐసీ గుంటూరు జోనల్ మేనేజర్ నరసింహారావు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.




## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ సీతారామయ్య



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొదిలి రోడ్డులో శ్రీ సాయి కృష్ణ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఒంగోలు పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ దంపతులు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, దర్శి సీఐ రామారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, శోభారాణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించే దుకు వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే పేదలకు వైద్యాన్ని,పేద విద్యార్థులకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తుందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సా ర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు ఈరోజు హనుమంతునిపాడు మండలం పార్టీ కార్యాల యం, మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనువాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కళాశాల,వైద్యశాలలను కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రైవేటీకరణ చేస్తామనటం దుర్మార్గమన్నారు.ప్రభుత్వాలు ఎప్పుడూ నిరుపేద, పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధికి పనిచేయాలని కానీ వారి అభివృద్ధి కుంటుపడే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గాయం బలరాం రెడ్డి,యక్కంటి శ్రీనివాసులు రెడ్డి,గాండ్లపర్తి ఆదినా రాయణ రెడ్డి,మద్ది తిరుపతయ్య,సూరిశెట్టి నారాయణ స్వామి, కొదమల బెంజిమెన్,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, కస్తాల బాలాజీ ,కటికల వెంకటరత్నం,కలికాయి నారాయణ, శ్యామల సాంబిరెడ్డి,కేతిబోయిన వెంకట కాశయ్య, కత్తి రాజారావు,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, ఇట్టెం కృష్ణ,కత్తి మరియబాబు,మేకల రాఘవరాజు, యహోశువ,కోల కొండయ్య, భీమవరపు చెన్నయ్య, భూతపాటి దేవయ్య, మల్లెల వెలుగొండయ్య, దబ్బుగొట్టు సుబ్బారావు, గోపి,పాపబత్తిన బాలస్వామి,కోటికల లింగేశ్వరరావు, వేశపోగు జక్రయ్య,మోర లక్ష్మిరెడ్డి, తప్పెట అనిత,కత్తి కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన నూతన అదనపు కలెక్టర్ వి.భావన



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ని బాపట్ల జిల్లా నూతన అదనపు కలెక్టర్ వి.భావన మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం బాపట్ల జిల్లా నూతన అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వి.భావన జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ బి.ఉమామహే శ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసినారు.ముందుగా పలువురు అధికారులు నూతన అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## టిడిపిలో చేరిన కేతిరెడ్డి బాలకోటిరెడ్డి వర్గం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీకి చెందిన కేతిరెడ్డి బాలకొండారెడ్డి తెలుగుదేశం పార్టీ లో గురువారం మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఆర్‌టిఆర్ ముప్పాళ్ళపాడు సొసైటీ ప్రెసిడెంట్ కుందురు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంబడి అనుచరులు చేరడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేసపోగు రాజేష్ యస్ సి సెల్ నాయకులూ బాలసాని కోటయ్య తాతపూడి బుజ్జి రెడ్డెమ్ తిరుపతిరెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య టీడీపీ నాయకులు లింగంగుంట్ల గ్రామా పార్టీ ఉప అధ్యక్షులు లక్కినేని అంకయ్య దస్తగిరి కేతిరెడ్డి బలాకాశయ్య నాగార్జన, పరదేశ్, కోలా పొట్టెయ్య, రామినేని శ్రీను, లింగంగుంట్ల గ్రామా ఉపసర్పంచ్ రత్తమ్మ కుమారుడు కేతిరెడ్డి బాలకొండారెడ్డి, టీడీపీ తీర్థం పుచ్చు కున్నారు. బుచి కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండారెడ్డి కాస మ్మ, కేతిరెడ్డి నాగేంద్రరెడ్డి, పావులూరి శ్రీను, కోలా క్రీస్తు రాలు, వెంకటేశ్వర్లురెడ్డి, రాపాతటి రమణయ్య, చికటి వెం కట వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, మహిళా సోద రి మణులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కృష్ణను సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది



నగరం, మేజర్‌న్యూస్: ఆక్వా కల్చర్ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించకపోతే పర్యావరణంపై గణనీయంగా ప్రభావం చూపుతుం దని, స్థిరమైన పద్ధతులు అవలంబించటంతో ఆర్థిక, సామాజిక స్థిరత్వం ఏర్పడుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పివి కృష్ణ అన్నారు. గురువారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జంతుశాస్త్ర విభాగం & ఆక్వా కల్చర్ ఆధ్వర్యంలో సుస్థిర మత్స్య సంవర్థనం-వ్యాధుల నియంత్రణ అనే అంశంపై ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ నీటి వనరుల జీవవైవిధ్యం పరిరక్షించడం, దీర్ఘకాలిక స్థిరత్వం పొందడం జరుగుతుందన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది ప్రొఫెసర్ కృష్ణను సత్కరించారు. కార్యక్రమం లో కళాశాల జంతుశాస్త్ర శాఖాధిపతి డాక్టర్ కె. సురేష్‌బాబు, అధ్యాపకులు బి. అనూరాధ, సిహెచ్. సుధీర్, విశ్వవిద్యాలయం, కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన




బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ కార్యాల యం కౌన్సిల్ హాల్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి అధ్యక్షతన సిపిఆర్ పై సచివాలయ సిబ్బ ందికి, మహిళ పోలీసులకి, విస్తృతంగా అవగాహన కల్పిం చారు. గుండెపోటు ఏమర్జెన్సీ సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కూర పాటి శ్రీకాంత్, డాక్టర్ కీర్తి, రెడ్ క్రాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: గత నెల19 ప్రారంభమై ఈనెల 8, 9,10 తేదీలలో పందిళ్ళపల్లి, కోలలపూడి, ఇంకొల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలలో వేటపాలెంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ప్రతి భ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధా నోపాధ్యాయులు మహమ్మద్. నహిద గురువారం మీడియా కు తెలియజేశారు. అండర్ -17 విభాగంలో 100, 400 మీ.లో కాటంరాజు, 200 మీ.లో కిషోర్, హైజంప్‌లో రహీం, ఖోఖోలో కాలిషా, కబడ్డీలో కాటంరాజు, చెస్‌లో గోపికృష్ణ, వాలీబాల్‌లో కిషోర్, 5కి.మీ, 3కి.మీ. రన్నింగ్ లో గృహత్, శ్రీను, అండర్ -14 విభాగంలో 200 మీ. 400మీ, వాలీబాల్‌లో వినయ్ కుమార్, 400మీ.లో సతీష్ కుమార్, చెస్‌లో దేవరాజు, ఖోఖోలో చందు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సం దర్భంగా ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది క్రీడా కారులను, పిఈటి కె. మమతను అభినందించారు.

# శ్రీ గురురాఘవేంద్రస్వామిని దర్శించుకున్న జిల్లా ప్రజాప్రతినిధులు





ఒంగోలు, మేజర్‌న్యూస్: గురువారం ఉదయం మంత్రాలయం పట్టణంలో శ్రీగురురాఘవేంద్ర స్వామిని ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయన అర్చకులు నేతలకు స్వాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, సహచర మంత్రులతో పాటు జిల్లా శాసన సభ్యులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ముఖ్య నేతలు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వానికి కెఎస్ఎస్ సభ్యులు రథసారథులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతాపురం, ఉమ్మనపల్లి గ్రామంలో కుటుంబ సాధికారిక సారదుల కెయస్ యస్ సభ్యులతో ఉమ్మనపల్లి హనుమంతాపురం లలో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి నరసారెడ్డి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని కెఎస్ఎస్ సభ్యులకు శిక్షణ, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియ జేయడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు 60ఓటర్ల ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసు కుని గ్రామపార్టీ లేక మండల పార్టీ లేక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు రావలసినదిగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామా పార్టీ అధ్యక్షులు యల నాటి చిన్న కోటయ్య, నాగూర్ కోటయ్య మండల కస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయ కులు మువ్వ రంగసాయి యదవ్ మండలప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య టీడీపీ నాయకులు కూరకు వెంకట్ బుసి కోటిరెడ్డి, సింగిల్‌విండో నెంబల్లు కూరకు బాలనారాయణ, వేసపోగు రాజేష్ మండల యస్‌సి సెల్ అధ్య క్షులు కత్తి తిరుపాలు, జుటుకే రూబెన్, సుధాకర్, సుబ్బయ్య, జెట్టబోయిన వెంకటేశ్వర్లు, బత్తుల కొండయ్య, జూటికే రోజేష్, కాలేబు, శెట్టి దేవసహాయం, రంగనాయ కులు, గురప సాల అంనందం సుద్దుల నారాయణ, సానికొమ్ము నారాయణ, పోలయ్య, ఫీల్డ్ అస్సిటేంట్ మురళి, హరి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతి రెడ్డి, నల్లబోతుల హనుమంతు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్ జిఎస్టీ'తో వాహన కొనుగోళ్లలో ధరలు తగ్గింపు

## - ఒంగోలులో స్మాల్ వెహికల్స్ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఒంగోలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమి షనర్ ఆర్.సుశీల ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' 2.0 కార్యక్రమంలో భాగంగా స్మాల్ వెహికల్స్ ర్యాలీని నిర్వహించారు. 'వికాస్ విశ్వాస్-నమ్మకమైన అభివృద్ధి' అనే నినాదంతో వాహనాలు జీఎస్టీ తగ్గుదలను తెలియపరుస్తూ స్మాల్ వెహికల్స్ అనగా ఆటో రిక్షా, మోటర్ కార్స్, క్యాబ్స్, లారీలు, బస్సులు, ట్రాక్టర్స్ కు 28 శాతం నుండి 18 శాతం వరకు తగ్గించుట, 12 శాతం నుంచి 5 శాతం వరకు రాయితీనిస్తూ ఇది వరకు రూ 9.8 లక్షల ధర గల మినీ ట్రక్‌కు దాదాపు రూ.2.75లక్షల జీఎస్టీ ఇప్పుడు సవరించిన 18 శాతం రేటుతో అదే వాహనంపై రూ 1.4లక్షల పన్ను తగ్గింది. దీని వలన చిన్న వాహన దారులు లబ్ది పొందుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చినటువంటి ఈ అరుదైనటువంటి రాయితీలను ప్రకా శం జిల్లా ప్రజలందరూ వాహనాలు కొనుగోలు చేసి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాధర్ సుజాత, ఆర్డీవో కళావతి, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ డి. సత్య ప్రకాష్, మోటార్ వాహన తనిఖీ అధికారులు, కార్యాలయ సిబ్బంది, డీలర్స్, గవర్నమెంట్ స్కీం లబ్ధి పొందిన టువంటి ఆటో డ్రైవర్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసి ఉన్నారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే చర్యలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 35 మందికి జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారు. ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 35 మందిని కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానా విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని పోలీస్ అధికారులు అన్నారు.



# శిద్దా సుధీర్‌ను సత్కరించిన అంకారావు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: చీమకుర్తి హరిహర క్షేత్రంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త టిటిడి మాజీ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ జన్మది నోత్సవ వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు ఆధ్వర్యంలో పలువురు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంకారావు పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్‌కు జన్మదినంలో భాగంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ కె.రాఘవ, చీమకుర్తి మండల కూటమి నాయకులు చప్పిడి వెంకన్న కలిసి శిద్దాసుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్ద రాఘవరావు తనయుడు, యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మరియు ఆర్యవైశ్య ప్రముఖులు గురువారం చీమకుర్తి హరిహర క్షేత్రంలో కలిసి పూలమాలతో సత్కరించారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య ఆర్యవైశ్య నాయకులు స్వామి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఈమట్ ఆన్లైన్ ఎగ్జామ్ జిల్లా కోఆర్డినేటర్‌గా హెచ్ఎం రమేష్ నియామకం



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: ఈమట్ - ఎడ్యుకేషనల్ ఎపిఫనీ మెరిట్ టెస్ట్ అనే ఎన్జీవో సంస్థ మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 7, 10వ తరగతుల ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఆన్లైన్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబ రిచిన జిల్లా, రాష్ట్రస్థాయిలో మొదటి ముగురికి నగదు, ప్రశంసా పత్రంతో ప్రోత్సహిం చడం జరుగుతుందని ఈమట్ ఎడ్యుకేషనల్ ఎపిఫని మెరిట్ టెస్ట్ జిల్లా కోఆర్డినేటర్ వి.రమేష్ తెలిపారు .

# సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై సదస్సు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు వారి ఆదేశాల మేరకు విద్యాలయంలో సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే అంశంపై విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమణి సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపల్ నిర్మలమణి మాట్లాడుతూ భారతదేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి అమెరికా విధించిన ప్రపంచ సుంకాల ప్రభావం, ప్రధాని నరేంద్ర మోడీ జీ ప్రవేశపెట్టిన మేకింగ్ ఇండియా, ఆత్మా నిర్భర్ భారత్ వంటి దాశనిక కార్యక్రమాలపై ఆమె ప్రసంగించారు. వారి మాటలు విద్యార్థులలో అవగాహన మరియు దేశభక్తిని రేకెత్తించాయి. భారతదేశం ఆర్థిక స్థితిస్థాపకతా, ఆవిష్కరణ ఆధారిత భవిష్యత్తును నొక్కి చెప్పారు. ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ డీన్ అకడమిక్స్, ఓఎన్‌డి ప్రొఫెసర్ రాజమోహన్ మాట్లాడుతూ భారతదేశ భారతదేశ భవిష్యత్తు ఆర్థిక ధోరణులు 2.0 సంస్కరణలు, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవేర్నెస్‌పై ప్రసంగించారు. కొత్త జిఎస్టి ఫ్రైమ్ వర్క్ భారత దేశ రక్షణ మరియు సమస్యాగత రంగాలను ఎలా బలపుపేతం చేస్తుందో, సంస్కరించబడిన జీఎస్టీ పర్యావరణ వ్యవస్థ కింద అట్టడుగు స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఆర్థిక పరివర్తనను ఆయన ప్రజెంటేషన్ అందంగా వివరించారు. వాణిజ్య విభాగ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్రావు, డాక్టర్ శివాజీ, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి బి.పద్మజ వనిత, ఆక్వా కల్చర్ విభాగం నుండి సురేష్ అశ్వత్ నారాయణ, అధ్యాపకేతర సిబ్బంది ఏడుకొండలు, ప్రసన్నకుమార్, వి.కాశీ విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పొన్నూరు అనురాధను ఉద్యోగం నుండి తొలగించాలి: సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం చేకూరపాడు ఓరియంటల్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా పని చేస్తున్న పొన్నూరు అనురాధ అక్రమ పద్దతిలో ఉద్యోగం పొందిందని, దీంతో పాటుగా సర్వీస్‌లో ఉంటూ సెలవు లేకుండా బిఈడి, ఇంజనీరింగ్ చదువులు చదివి, నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు పొందటమే కాకుండా, ప్రభుత్వాన్నే తప్పుదారి పట్టించిన అనురాధను విధుల నుండి తొలగించాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. గత నెలలో మాదిగ సంక్షేమ



పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అనురాధ పై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ ఫిర్యాదుపై గురువారం ఒంగోలు డిప్యూటీ డిఈఓ కార్యాలయంలో జిల్లా ఉపవిద్యాధికారి చంద్రమౌళి ఎదుట హాజరై, అనురాధ ఉద్యోగం నకిలీ సర్టిఫికెట్లతో ఏ విధంగా పొందిందని, పూర్తి సమాచార పత్రాలను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, కత్తి శేషారావు, ఒంగోలు నగర యాదవ జేఏసీ అధ్యక్షులు దూళ్ల అప్పారావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కంకణాల రమాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలు అక్టోబర్ 13,14,15 అనంతపురంలో జరిగాయి. ఈ మహాసభలకు ప్రకాశం జిల్లా నుండి పదిమంది ప్రతినిధులు హాజరయ్యారు. చివరి రోజు రాష్ట్ర నూతన నూతన కమిటీ ఏక గ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్ష, కార్యదర్శులుగా కే.శ్రీదేవి, వి.సావిత్రి, కోశాధికారిగా డి. శ్రీనివాస కుమారి ఎన్నికయ్యారు. 14 మందితో కూడిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్‌లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రకాశం జిల్లాకు చెందిన కంకణాల రమాదేవి ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ప్రకాశం జిల్లా నుండి సయ్యద్ షర్మిల ఎన్నికయ్యారు. వీరి ఇరువురికి వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ఎంపీపీ యద్దనపూడి పుట్టినరోజు వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : చీమకుర్తిలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చాంబర్లో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు కేకును కట్ చేశారు. వైస్సార్ పార్టీ నాయకులు, మండల పరిషత్ ఉద్యోగులు సిబ్బంది ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావుకు శాలువాలు, బొకేలతో అభిమానం చాటుకుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాడు శేఖర్ రెడ్డి, సిహెచ్ మస్తాన్ రెడ్డి, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, చీదర్ల శేషు భీమన వెంకట్రావు, గాలి వెంకటసుబ్బయ్య, ఏలూరు సుబ్బారావు, సురేష్, ఏ. రామబ్రహ్మం, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలి



పామూరు, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ కుమార్తె కృప లక్ష్మిని అసభ్యపదజాలంతో హేళన చేసిన గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, పామూరు ఎంపిపి గంగసాని లక్ష్మీ అన్నారు. భూమిని భారత దేశాన్ని ఒక స్త్రీగా వర్ణించడం మన సంప్రదాయం అన్నారు. స్త్రీని గౌరవించే సమాజంలో మహిళను ఇలాగే కించపరిచే పదజాలం అంగీకరించ రాదన్నారు. ఇకనైనా తీరు మార్చుకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

## హాస్టళ్ళలో వసతులు కల్పించాలి: సిపియం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సిపిఎం అధిష్టానం ఆదేశాల మేరకు సిపియం నాయకులు గురువారం మండలకేంద్రమైన సిఎస్ పురంలోని వెనుకబడిన బాలుర వసతిగృహం అదేవిధంగా యస్సీ వసతిగృహం పరిశీలించారు. హాస్టళ్లలో సరైన వసతులు లేవని ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు తమదృష్టికి తీసుకువచ్చారని సిపియం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం వసతిగృహాలకు సొంతభవనాలు నిర్మించాలని అదేవిధంగా రెగ్యులర్ వార్డెన్ నియమించాలని విద్యార్థులకు అన్నివసతులు కల్పించి ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన గుర్తు తెలియని శవం




ఉలవపాడు,మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలం లోని కరేడు పంచాయతీలోని బట్టి సోమయ్యపాలెం సముద్ర తీరానికి ఓ గుర్తు తెలియని శవం కొట్టుకొచ్చిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. నలుపు రంగు ప్యాంటు పాచి రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తిని గుర్తుపట్టిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌ని సంప్రదించాలని ఎస్ఐ అంకమ్మ తెలిపారు.

## 18న జైభీమ్‌రావు భారత్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గురువారం సాయంత్రం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బౌద్ధధర్మ ప్రచార కేంద్రం దగ్గర జైభీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరుగునున్న రౌండ్ టేబుల్ సమావేశం నకు సంబంధించిన పరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ కృష్ణారావు, దళిత మహాసభ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేందర్ బహుజన్, దళిత కళా మండలి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మాల సంపత్ కుమార్, బీసీ నాయకులు పిన్నిక శ్రీనివాస్, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, తదితర సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 18వ తేదీనసాయంత్రం నాలుగు గంటలకు అంబేద్కర్ భవన్ నందు నిర్వహించబడుతోందని తెలియజేశారు. ప్రజాస్వామిక పోరాట నాయకులు, డాక్టర్లు, లాయర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయవల్సిందిగా కోరారు.

## బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం ఇచ్చిన నేత వైఎస్ జగన్: గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల అధ్యక్షులు రంగసాని హుస్సేన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు, వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూడూరి అనిల్ బాబు, జె.గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3న పారిశుద్ధ్య కార్మికులు ఒకరోజు సమ్మె

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల అందరూ నవంబర్ మూడో తేదీన ఒకరోజు సమ్మెలోకి వెళ్లబోతున్నట్లు కార్మికులు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందించారు. తమ సమస్యలు సమాన పనికి సమాన జీతం కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలనే, తదితర డిమాండ్లతో ఈ సమ్మె ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తన్నీరు సింగరకొండ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు కామాక్షి ఎలిజిబెత్ రాణి డివి లక్ష్మి నాగమణి చిన్నమ్మాయి సోము దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** స్నానానికి వెళ్లే పర్యాటకులు మద్యం సేవించి వెళ్ళరాదని తెలియ జేశారు. సముద్రంలో ప్రమాదాలు జరిగిన వెంటనే రక్షించడానికి నాలుగు బోట్లను ఏర్పాటు చేశామని అని చెప్పారు. బీచ్ కు వచ్చే పర్యాటకులు సముద్రంలో లోతైన ప్రాంతాల వెళ్లకుండా సమీప ప్రాంతాల్లో స్నానాలు ఆచరించి సురక్షితంగా తిరిగి వెళ్ళాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్, జీఎస్టి స్టేట్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ గ్లోరియా కుమారి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లికుమారుని ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖులు యాళ్లవెంకటనారాయణ లక్ష్మీనారాయణమ్మ దంపతుల కుమారుడు యాళ్లనరేంద్ర వివాహం సందర్భంగా గురువారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పాల్గొని పెండ్లి కుమారుడు నరేంద్రను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరి పార్ధసారధి, తోటఅశోక్ నాయుడు, యస్.పీరయ్య నాయుడు, బి.మాలకొండయ్య,యం.రవి, రేనాటినారాయణ, యస్.శ్రీనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి బలం పోషకాహారం: సిడిపిఓ



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్య పరంగా బలం చేకూరుతుందని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి దేవి అన్నారు. గురువారం అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని చుండూరు అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం ముగింపు కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తల ఘనంగా నిర్వహించారు. చుండూరు,మోదుకూరు సెక్టార్ల సూపర్వైజర్లు శకుంతల,లక్ష్మి పద్మావతి ల ఆధ్వర్య ంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ లక్ష్మిదేవి మాట్లాడుతూ అధిక నూనె వినియోగం వలన కలిగే హానికర ఫలితాలు,సమతుల్య ఆహారం ద్వారా గుండె జబ్బులు,షుగర్ వంటి సమస్యలు నివారించవచ్చునన్నారు. గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ జాలాది రూబేను మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసిన పదార్థాలను వంటకాలను ఎంపీపీ రూబేను సిడిపిఓ లక్ష్మీదేవి మండల పరిషత్ ఏఓ సుధారాణి డిప్యూటీ తహ శీల్దారు శ్రీనివాసరావు లు పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలను అభినంది ంచారు. కార్యక్రమంలో గర్భవతులకు సీమంతాలు పిల్లల అన్నప్రాసన కార్య క్రమాలు జరిగాయి. కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, ఎన్ఎంలు, గర్భవతులు పాల్గొన్నారు.

# ఘనంగా కదిరి బాబురావు కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో 2021 సంవత్సరం బ్యాచ్ వ్యవసాయ డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కదిరిపార్థసారథి మాట్లాడుతూ ముందుగా నాలుగు సంవత్సరాలు వ్యవసాయ విద్యను విజయవంతంగా అభ్యసించి మంచిప్రతిభ కనబరచి వ్యవసాయడిగ్రీ పట్టాలు అందుకుంటున్న విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా మారు మూల ప్రాంతంలో వ్యవసాయ ఉద్యాన కళాశాలలు స్థాపించి విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించి నాణ్యమైన విద్యను భోదిస్తున్నట్లు రాష్ట్రస్థాయిలో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు అందుకు క్రమశిక్షణ, అత్యాధునిక సాంకేతికత గల ల్యాబ్‌లు, అందుబాటులో పంటల ప్రయోగాలకు భూమి ఇతర వసతులు కల్పించినట్లు కదిరిపార్థసారథి అన్నారు. అనంతరం వ్యవసాయ డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీపట్టాలు అందజేసి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపి డిగ్రీ గ్రాడ్యుయేట్ పూర్తిచేసి సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు ఉన్నతస్థాయిలో రాణించా లన్నారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి, డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, కెనరా బ్యాంకు కనిగిరిశాఖ అధికారులు సుధీర్ కుమార్, విజయలక్ష్మి,అధ్యాపకులు, కెవియన్‌ఎల్ ప్లస్ కళాశాల సిబ్బంది, గ్రామస్థులు విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు కరణం ఓదార్పు

వేటపాలెం, మేజర్‌న్యూస్: కొత్తపేట వడ్డీ సంఘం గ్రామానికి చెందిన కూచన షారోన్, కోట గౌతమ్ లు ఆదివారం సముద్ర స్నానానికి వెళ్లి అలల వృద్ధుతికి సముద్రంలో మునిగి మృతి చెందగా గురువారం వారి నివాసాలకు వెళ్లి యువకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు అనంతరం మృతి చెందిన కోట గౌతమ్ కుటుంబ సభ్యులను, కూచన షారోన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, దుఃఖంలో ఉన్న వారికీ ధైర్యం చెప్పి మీకు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చీరాల నియోజకవర్గ వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధువును ఆశీర్వదించిన టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన గుర్రంమస్తాన్ మేనకోడలు పాశం కిష్టయ్య విజయమ్మ దంపతుల కుమార్తె అమూల్య వివాహం సందర్భంగా గురువారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి రవికుమార్, పలువురు నాయకులు పెండ్లికుమార్తె అమూల్యను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రవికుమార్, గుర్రం మస్తాన్, బోయిన లక్ష్మయ్య, మన్నేపల్లి సురేష్, మారెళ్ల రవి, బోయిన మాలకొండయ్య, బోయిన రాయుడు, మన్నేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అద్దంకిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఒకటి, రెండు వార్డులలో కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కన్నే బోయిన అనంతలక్ష్మి, ఒకటో వార్డు కౌన్సి లర్ కొత్తగార్ల వెంకట సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వివాహిత మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన దామవరపు వహీదా కడుపులో నొప్పి భరించలేక ఇంటిలో ఉన్న ఎలుకల మందులు తిని ఒంగోలులో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం కారుమంచి గ్రామానికి చెందిన దామవరపు అరవిందు 2019వ సంవత్సరంలో చీరాలకు చెందిన వహీదా అను ఆమెను ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అప్పటినుండి అరవింద్ వహీదలు కారుమంచి గ్రామంలో కాపురం ఉంటున్నట్లు తెలిపారు. దామవరపు వహీదకు తన భర్త సంపాదన కుటుంబ పోషణకు చాలక పోవడం వలన, వాయిదాకు కొంత కాలం నుండి కడుపులో నొప్పిగా ఉన్నట్లు ఆమె భర్త అరవిందు పలుమార్లు హాస్పిటల్ చూపించినట్లు తెలిపారు. ఈ విషయం వహీదా తన తల్లిదండ్రులతో చెప్పగా వారు పలుమార్లు చేరాలని ఉంది వచ్చి వైదెను చూచి వెళుతున్నట్లు, వహీదా తల్లి మస్తాన్ బి కూడా పెద్ద హాస్పిటల్‌లో చూపిస్తామని చెప్పినట్లు తెలిపారు. బుధవారం ఉదయం వహీదాకు విపరీతమైన కడుపు నొప్పి రావడం వలన సదరు కడుపు నొప్పి భరించలేక ఇంటిలో ఉన్న ఎలుకల మందును తిన్నట్లు తెలిపారు. అది గమనించిన వహీదా భర్త అరవింద్ చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రకాశం వైద్యశాల నందు చేర్పించినట్లు తెలిపారు. ఒంగోలు ప్రకాష్ వైద్యశాల చికిత్స పొందుతూ గురువారం వహీదా మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ తెలియజేసినట్లు తెలిపారు. వాయిదా తల్లి మస్తాన్ బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు ఒంగోలు రిమ్స్ వైద్యశాల నందు మృతు రాలు వహీదాకు సవ పంచినామ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

## బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: దీపావళి సందర్భంగా అడవులదీవి టేషన్ పరిధిలో బాణాసచా షాపులు ఏర్పాటు చేయదలచిన వారు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలని ఎస్సై బత్తుల బాబురావు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒక్కో బాణాసంచా దుకాణానికి మధ్య 3 మీటర్లు దూరం ఉండాలన్నారు. ఎదురెదురుగా దుకాణాలు ఉండరాదని జన సంచరించే ప్రదేశాలలో దుకాణాలు ఏర్పాటు చేయరాదని గ్రామానికి దూరంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చుట్టు ప్రక్కల హౌస్ కీపింగ్ తప్పని సరిగా నిర్వహించా లన్నారు. దుకాణాల లోపల హెూల్జ న్ లాంప్స్, అలంకార దుస్తులు, కాగితాలకు అనుమ తులు లేవన్నారు. రెవెన్యూ, పంచాయితీ, ఫైర్, పోలీస్, అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు గైకొని మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ



చీరాల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం జిఎస్టి 2.0 సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో నాలుగు వారాలు నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పెస్ట్ వల్ కార్యక్రమంలో భాగంగా గురువారం చీరాల పట్టణంలో మోటార్ రవాణా, సేల్ టాక్స్ అధికారులు కలసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో మొబైల్ రంగంపై జీఎస్టీ ప్రభావం తగ్గిన అంశంపై ప్రజలకు వివరిస్తూ వాహనాల ద్వారా ర్యాలీ చేపట్టారు. సందర్భంగా ఆయా శాఖలో అధికారులు మాట్లాడుతూ జిఎస్టి 2.0 ప్రభావంతో అన్ని రంగాలలో తయారవుతున్న ఉత్పత్తులపై ప్రజలకు భారీ ఊరకప్రజలకు భారీ ఊరక లభించిందన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడంతో వస్త్రా యిలో ఈ రంగాలపై తగ్గింపులు ఏర్పడ్డాయి అన్నారు. అదేవిధంగా ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన ఆటోమొబైల్ రంగంపై కూడా జిఎస్టి ఉపశమనాన్ని అందించింది అన్నారు. నూతన జీఎస్టీ సంస్కరణతో ప్రజల కొలువుల శక్తి పెరిగి వస్తువుకు డిమాండ్ ఏర్పడుతుందని.. దీని ద్వారా ఉపాధి రంగంపై ప్రభావం ఉంటుందన్నారు. స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.శ్రీనివాసరావు, స్టేట్ టాక్స్ అధికారి జమీర్ అహ్మద్, ఆర్టీవో రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శనీయులు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం



కొమరోలు, మేజర్‌న్యూస్: మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శనీయుడని ఆయన నుండి నేర్చుకోవాల్సినేటివి ఎన్నో ఉన్నాయని ఎస్బిఎన్ఆర్ఎం ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రేవతీలు స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకొని, ఆయన జ్ఞాపకాలు, స్మృతులు, ఆయన చేపట్టిన సమాజ ఉపయోగకరమైన సూచనలు, సలహాలు మరువలేనివన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆయన అధిరోహించిన పదవులను, సాధించిన ఘనతను, విద్యార్థులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయిబాబా దేవస్థానంలో అఖండ జ్యోతి ప్రజ్వలన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం శ్రీ శ్రీ శ్రీ సిద్ద యోగిని గురు మాతాజీ ఆద్వర్యంలో సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞం, అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై 49 రోజులు 7 వారాల పాటు సాయి సచ్చరిత్ర పారాయణ కొనసాగుతుంది. దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, పరమేశ్వరి దంపతులు సాయిబాబాకు పూజలు నిర్వహించి పారాయణ మహాయజ్ఞం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబా దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, వీసీ రామశాస్త్రి, శ్రీ రాం మురళి, అంగులూరి చెంచులు, కమిటీ సభ్యులు బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, దామిరెడ్డి నాగేంద్ర రెడ్డి, టీవి కృష్ణారెడ్డి, అగస్త్య రాజు హనుమంతరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మారెళ్ళ ఉమాకాంత్, పాల్వాది జగదీష్, పేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం విక్రయాలు

### - బ్రాందీ షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ సీఐ



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: అధికారుల ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం ప్రొఫెషనల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాలైన ఎర్రగొండ పాలెం, త్రిపురాం తకం, పుల్లలచెరువు మండలాల్లో మద్యం విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. గురువారం పుల్లలచెరువులోని జనతా వైన్స్ ను ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచనల ప్రకారం ప్రతి బ్రాందీ షాపులో 'సురక్ష యాప్' ద్వారా మద్యం బాటిల్‌ను స్కాన్ చేసి వినియో గదారులకు ఇవ్వవలసి ఉంటుంది. బాటిల్ స్కాన్ చేయని పక్షంలో సంబంధిత షాపులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోనుంది. అలాగే ఎంఆర్పీ ధరలకు మించిన రేటుకు మద్యం విక్రయించినా లేదా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసినా ఆ షాపుల లైసెన్స్ రద్దు చేయడం సహా తగిన చర్యలు తీసుకోనున్నరని సిఐ శ్రీనివాసులు తెలిపారు.

## ఆక్రమణలు గుర్తించి చర్యలు తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: తూర్పు సత్రం ఆస్తులు ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి కోరారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డిని కలిసి సమస్య వివరించారు. ఆమె వెంట జనసేన నాయకులు ఉన్నారు.













# కోలాహలంగా 'శిద్దా సుధీర్' జన్మదిన వేడుకలు

ఒంగోలు, చీమకుర్తి, మేజర్‌న్యూస్: యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. ఒంగోలులోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు, అభిమానులు మధ్య కోలాహలంగా పుట్టిన రోజు సంబరాలు జరిగాయి. అర్ధరాత్రి నుంచే సుధీర్ నివాసం వద్ద సంబరాలు ప్రారంభమయ్యాయి. బాణా సంచా కాలుస్తూ అభిమానులు సందడి చేశారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను సుధీర్ కట్ చేశారు. శుక్రవారం ఉదయం ముందుగా నివాసంలో ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం శిద్దా సుధీర్‌కు తల్లిదండ్రులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతిలు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీస్సులను తీసుకున్నారు. ఈ వేడుకలలో అభిమానులు, వ్యాపార, వాణిజ్య, గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని శిద్దా సుధీర్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పుటూరి కృష్ణ ఆధ్వర్యంలో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం





అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీ కేక్ గజ మాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులను, శిద్దా రాఘవరావు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు, చీమకుర్తి, దర్శి, మార్కాపురం, పొదిలి ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దా సుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో వైభవంగా సుధీర్‌కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దర్శి నగరంలో శిద్దా అభిమానులు, మండాది సుబ్బారావు ఆధ్వర్యంలో వృద్దులకు నూతన వస్త్రాలు, అన్నదానం, మునిసిపల్ సానిటరీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ. ఎం.శివరామ్ ఒంగోలు రిమ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించారు.

# అన్నీ జిమ్మిక్కులే!!

## ఒఎంసి పారిశుద్ధ్య కార్మికుల మస్టర్‌లలో 'మాయ'
## పనిలోకి రాని కార్మికులకు హాజరు
## జేబులు నింపుకుంటున్న అధికారులు
## రెండు రకాల మస్టర్‌లు నమోదు చేస్తున్నట్టు విమర్శలు
## లక్షల్లో దోచుకుంటున్నారని ఆరోపిస్తున్న కార్పొరేటర్లు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఇది ఒక్క నాలుగో పారిశుధ్య డివిజన్‌లో నెలకొని ఉన్న పరిస్ధితి మాత్రమే కాదు. నగరంలో ఐదు పారిశుధ్య డివిజన్‌లు ఉంటే అన్నీ డివిజన్‌లలో దాదాపు ఇదే పరిస్ధితి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో ఆప్కాస్ కింద 681 మంది కార్మికులు పనిచేస్తున్నారు. రెగ్యులర్ కార్మికులు 85 మంది ఉన్నారు. వెరసి మొత్తం ఆ విభాగంలో ఉన్న పారిశుధ్య కార్మికుల సంఖ్య 766. వీరిలో రోజుకు 20 నుంచి 30 శాతం మంది కార్మికులు విధులకు హాజరు కావడం లేదని సమాచారం. విధులకు హాజరు కాని కార్మికులు వచ్చినట్లు నమోదు చేసి ఆవిభాగం అధికారులు కార్పొరేషన్ సొమ్ము కాజేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అంటే నెలకు లక్షల్లోనే అధికారులు కార్మికుల మస్టర్‌ల మాటున కాజేస్తున్నారని తెలుస్తోంది.

### దోపిడి జరుగుతోంది ఇలా...

ఐదు పారిశుధ్య డివిజన్‌లలో ప్రతి రోజు ఉదయం 5గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు అధికారులు అటెండెన్స్ నమోదు చేస్తారు. నమోదు సమయంలో విధులకు హాజరు కాని కార్మికులకు కూడా హాజరు వేస్తున్నట్లు సమాచారం. సెలవులో ఉన్న కార్మికులు ఏ రోజు విధులకు రాలేదనే సమాచారాన్ని మరో రిజిస్టర్ లేదా పుస్తకంలో శానిటేషన్ అధికారులు నమోదు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కార్మికులు విధులకు రాక పోయినా విధులకు వచ్చినట్లు నమోదు చేసి కార్మికులకు జీతం వచ్చిన తరువాత వారి వద్ద నుంచి సెలవు రోజుల్లో ఆఫ్‌సెంట్ నమోదు చేయనందుకు గాను డబ్బులు దండుకుంటున్నారని పలువురు కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు.

### రూ. 27 కోట్లకుపై మాటే...

ఆప్కాస్ కార్మికులు 681 మందికి కార్పొరేషన్ ద్వారా ప్రతి నెలా సుమారు రూ.1.43 కోట్లు వేతనాలు చెల్లిస్తున్నారు. రెగులర్ కార్మికుల వేతనం ఒక్కోక్కరికి నెలకు రూ.80 వేలు మొదలు



మస్టర్ పాయింట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్లు

రూ.1.20 లక్షలు, ఆపైన జీతం తీసుకుంటున్న వారు కూడా ఉన్నారు. ఒక్కో రెగ్యులర్ కార్మికుడికి యావరేజిన నెలకు లక్ష రూపాయలు లెక్కించినా వారి జీతాలు నెలకు రూ.85లక్షలు అవుతోంది. ఈలెక్కన ఆప్కాస్ కార్మికులు, రెగ్యులర్ కార్మికులకు నెలకు కార్పొరేషన్ ద్వారా చెల్లిస్తున్న జీతాలు సుమారు రూ. 2.28 కోట్లు. ఏడాదికి జీతాలకు కార్పొరేషన్ చేస్తున్న ఖర్చు సుమారు రూ. 27.36 కోట్లు. రెగ్యులర్ కార్మికులలో నెలకు లక్షకు పైగా జీతం తీసుకుంటున్న వారు కూడా ఉండటంతో ఈ ఖర్చు ఇంకా అదనంగా కూడా ఉంటుంది. వెరసి రమారమి శానిటేషన్‌కు సంవత్సరానికి జీతాల రూపంలో ప్రభుత్వం చేస్తున్న ఖర్చు సుమారు రూ.29 నుంచి రూ.30 కోట్లు.

### అధికారులు వెనకేసుకుంటున్నదెంతో...?

నగరంలో ఐదు పారిశుధ్య డివిజన్‌లు ఉంటే ఒక్కో పారిశుధ్య డివిజన్‌లో సుమారు 120 నుంచి 130 మందికి పైగా ఆప్కాస్ వర్కర్లు ఉన్నారు. వీరు కాకుండా రెగ్యులర్ కార్మికులు ఆదనంగా ఉన్నారు. ఒక్కో పారిశుధ్య డివిజన్‌లో రోజుకు 20 నుంచి 30 మంది వరకు కార్మికులు ఆఫ్‌సెంట్ అవుతున్నారని సమాచారం. అయితే కార్మికుల మస్టర్ రిజిస్టర్‌లో కేవలం 5నుంచి 10 మందికి మాత్రమే ఆఫ్‌సెంట్‌లు నమోదు చేస్తున్నారు. మిగిలిన కార్మికులకు హాజరు వేస్తూ అధికారులు అవినీతికి పాల్పడున్నట్లు బలమైన విమర్శలు ఉన్నాయి. ఈలెక్కన పారిశుధ్య కార్మికుల మస్టర్‌లలో అధికారులు ప్రతి నెలా దండుకుంటున్న దొంగ మస్టర్ల డబ్బు లక్షల్లో ఉంటుందని సమాచారం. తిలా పాపం తలా పిరికెడన్నట్లు ఈ డబ్బును కార్పొరేషన్‌లోని వివిధ స్ధాయిల్లో ఉన్న అధికారులు పంచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇందులో పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఇస్తున్నారని పారిశుధ్య విభాగంలో పనిచేసే సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నారు. కార్మికుల మస్టర్‌లు గోల్‌మాల్ చేయడం ద్వారా పారిశుధ్య విభాగంలో నెలకు సుమారు రూ.20 లక్షల వరకు అవినీతి జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

## 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపులో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పుట్టినటువంటి పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, ఆ గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఒంగోలులోని అంబేడ్కర్ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం ఉన్నప్పుడే ముఖ్యంగా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నపుడే ఆ కుటుంబం, ఆ గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ స్ధాయి నుండి అంగన్వాడీ వ్యవస్థ ను తీసుకురావడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన, పౌష్టికాహార లోపం లేని పిల్లలను సమాజానికి అందించాల్సిన బాధ్యత ఐసిడిఎస్ సిబ్బందిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సువర్ణ, మెప్మా పిడి శ్రీహరి, ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డా. భాగీదర, విజయ చారిటబుల్ ఫౌండేషన్ న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డా. రవీంద్ర కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంలో భాగంగా రూపొందించిన పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. విశేష కృషి చేసిన 9 మంది సూపర్వైజర్లకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రాసన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రదం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# కనిగిరి అభివృద్ధిలో బైపాస్ రోడ్డు నిర్మాణం ఒక మైలురాయి




కనిగిరి, మేజర్న్యూస్: పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా సుమారు రూ.70 కోట్ల వ్యయంతో నిర్మించిన బైపాస్ రోడ్డును భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలులో జరిగిన కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కనిగిరి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కనిగిరి అభివృద్ధిలో కీలకమైన ఈ ప్రాజెక్ట్ పూర్తవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అమరావతి గ్రౌండ్స్ నుండి బైపాస్ రోడ్డు వరకు భారీ కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. కూటమి శ్రేణులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డుపై మానవహారం ఏర్పాటు చేసి, అభివృద్ధి పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. బైపాస్ రూపుదిద్దుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నిరంతర ప్రయత్నాలు, ప్రభుత్వ స్థాయిలో చేసిన కృషి ఫలితంగా ఈ కలల ప్రాజెక్ట్ సాకారం అయ్యిందని ప్రశంసించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కనిగిరి అభివృద్ధి చరిత్రలో బైపాస్ రోడ్డును నిర్మించడం ఒక మైలురాయి అని టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అన్నారు. దేశ ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కావడం కనిగిరి ప్రజలకు గర్వకారణం. కనిగిరి టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ సారధ్యంలో జరిగిన ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, మనోహరరావు, షేక్ జంషీర్ అహ్మద్, గాయం తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, తమ్మనేని వెంకటరెడ్డి, బుల్లా బాలబాబు, షరీఫ్, జక్రయ్య, రవి, సుబ్బారెడ్డి, ఫయాజ్, చీర్ల నాగార్జున, కాశీ, శేఖర్, నరసింహ, షద్రఖ్, మూలే శ్రీను, దొరసాని, కరణం అరుణ, ధనలక్ష్మి, పార్వతి, స్వప్న, తులసి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుడు వెంకట సుబ్బారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి

బాపట్ల, మేజర్న్యూస్: ఇటీవల నందిరాజ్ తోట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు వెంకట సుబ్బారెడ్డి నేషనల్ హైవే 216 పై రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సమస్యవరావ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు మాజీ సైనికులు మాజీ సైనికుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## 3న పారిశుద్ధ్య కార్మికులు ఒకరోజు సమ్మె

బాపట్ల, మేజర్న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల అందరూ నవంబర్ మూడో తేదీన ఒకరోజు సమ్మెలోకి వెళ్లబోతున్నట్లు కార్మికులు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందించారు. తమ సమస్యలు సమాన పనికి సమాన జీతం కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలనే, తదితర డిమాండ్లతో ఈ సమ్మె ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తన్నీరు సింగరకొండ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు కామాక్షి ఎలిజిబెత్ రాణి డివి లక్ష్మి నాగమణి చిన్నమ్మాయి సోము దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంపై అవగాహన కలిగి ఉండాలి



భట్టిప్రోలు, మేజర్న్యూస్: అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు సెక్టార్ పరిధిలో రాష్ట్రీయ పోషణ మాసం-2025 ముగింపు సందర్భంగా భట్టిప్రోలు గ్రామంలో గువారం అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ బి సంపూర్ణ అధ్యక్షత వహించారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శారీరక ఎదుటి పోషణ స్థాయి గుర్తింపు వయసుకు అనుగుణంగా సమతుల్యం, సరైన ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలనీ, ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల కోసం అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. పిల్లలలో రక్తహీనత, పోషక లోపం వంటి సమస్యలను ఎదుర్కోవడం కోసం తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమై మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలను సద్వినియోగపర్చు కోవాలన్నారు. అనంతరం పలువురు మేస్త్రీలకు సామూహిక సిమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి, ఎంపీటీసీ కౌతరపు పద్మవతి, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, సూపర్వైజర్ బి.సంపూర్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆహారమే జీవం వృథా చేయవద్దు



కనిగిరి, మేజర్న్యూస్: పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం 'మంచి ఆహారాలు, మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలపండి' అనే నినాదంతో ప్రజలకు ఆహార భద్రత, పోషకాహారం, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ మాట్లాడుతూ ఆహారం వృథా చేయకుండా పేదరికం మరియు ఆకలి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, నీటి సంరక్షణ, మరియు స్థానిక రైతులను ప్రోత్సహించడం ద్వారా మనం ఆరోగ్యవం తమైన సమాజం నిర్మించగలమని అన్నారు. ఆకలి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి వ్యక్తి పాత్ర ముఖ్యమని అన్నారు. ఆహారం వృథా చేయొద్దు పోషకాహారం తినండి ఆరోగ్యంగా ఉండండని పిలుపునిచ్చారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ 2030 నాటికి ఆకలిని అంతం చేయడం అనేది ఐక్య రాజ్యసమితి యొక్క సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో రెండోదని ఈ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వాలు చేపట్టాయని అందులో భాగంగానే జాతీయ ఆహార భద్రత చట్టం అమలులోఉందని చట్టం పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పోలీస్ రమణయ్య, గుడ్ హెల్ప్ ప్రతినిధులు స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతిగృహానికి త్వరలో వార్డెన్ నియామకం: ఎంఈఓ

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలోని కెజిబివిటైపు4 బాలికల వసతిగృహానికి త్వరలో వార్డెన్ నియామకం చేపడుతున్నట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. గురువారం శీలంవారిపల్లె బాలికల వసతిగృహం అదేవిధంగా కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలను ఎంఇఓ సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహంలో వార్డెన్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఎంఇఓ దృష్టికి తీసుకురాగా త్వరలోనే వార్డెన్ నియమి స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక నామినల్ రోల్స్ తయారు చేయడం ఉండదని యుడైస్ గణాంకాల ప్రకారం నామినల్ రోల్ తయారు చేస్తున్నట్లు ఎంఇఓ ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల విద్యనైపుణ్యాన్ని పరిశీలించారు. ఈనెలలో ప్రతిపాఠశాలలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు అపార్ గుర్తింపు సంఖ్య ప్రతి విద్యార్థికి అవసరమని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆధార్ కేంద్రం ఏర్పాటు గురించి సమాచారం ఇవ్వాలని ఎంఇఓ అన్నారు. ఎంఇఓ వెంట పాఠశాల అధ్యాపక సిబ్బంది ఉన్నారు.



## అంగన్వాడీలకు అదనపు డ్యూటీలు వద్దు?

భట్టిప్రోలు, మేజర్న్యూస్: అంగన్వాడీలకు ఐసిడిఎస్ సంబంధం లేని పనులకు వినియోగించవద్దని, పెన్షన్ డ్యూటీలు వేయవద్దని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ, గురువారం భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో సాతులూరి వెంకటరమణకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వాకా గృహలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు నెలలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లకు ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులను మరియు పెన్షన్ డ్యూటీ లను వేయవద్దని రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్ట్ నుంచి ఉత్తర్వులు వచ్చిన రెండు నెలల నుండి అంగన్వాడీలకు పెన్షన్ డ్యూటీలు వేస్తున్నారని వాటి వలన అంగన్వాడీలు చేయవలసిన పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. భట్టిప్రోలు మండలంలో పెన్షన్ డ్యూటీలు చేస్తున్న అంగన్వాడీలకు పెన్షన్ డ్యూటీలు వేయకుండా డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని నవంబర్ నెల నుండి అంగన్వాడీలు పెన్షన్ డ్యూటీలు హాజరుకారన్నారు. వారి స్థానాల్లో మరొకరిని ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భట్టిప్రోలు, వెల్లటూరు సెక్టార్ల నుండి రూపరాణి, భద్రకాళి, వరలక్ష్మి, వాణి వెంకటరమణ, కాంతమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి బలం పోషకాహారం: సిడిపిఓ



చుండూరు(భట్టిప్రోలు) మేజర్న్యూస్: గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్య పరంగా బలం చేకూరుతుందని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి దేవి అన్నారు. గురువారం అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని చుండూరు అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం ముగింపు కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తల ఘనంగా నిర్వహించారు. చుండూరు, మోదుకూరు సెక్టార్ల సూపర్వైజర్లు శకుంతల, లక్ష్మీ పద్మావతి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ అధిక నూనె వినియోగం వలన కలిగే హానికర ఫలితాలు, సమతుల్య ఆహారం ద్వారా గుండె జబ్బులు, షుగర్ వంటి సమస్యలు నివారించవచ్చునన్నారు. గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ జాలాది రూబేను మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసిన పదార్థాలను వంటకాలను ఎంపీపీ రూబేను సిడిపిఓ లక్ష్మీదేవి మండల పరిషత్ ఏఓ సుధారాణి డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసరావు లు పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో గర్భవతులకు సీమంతాలు పిల్లల అన్నప్రాసన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భవతులు పాల్గొన్నారు.



## ఏడో వార్డులో రచ్చబండ

చీరాల , మేజర్న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు హాజరై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామి కావాలని వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



## మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ సురక్ష యాప్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "ఏపీ ఎక్సైజ్ సురక్షా" యాప్ అందుబాటులోకి రావడం జరిగిందని . కావున మన బాపట్ల జిల్లాలోని మద్యం దుకాణాలు, బార్లు, టూరిజం బార్ మొత్తము మద్యం విక్రయదారులు కచ్చితంగా 'ఏపీ ఎక్సైజ్ సురక్షా" యాప్ ద్వారానే అమ్మకాలు జరపాలనిజిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బాపట్లలోని షాపులను తనిఖీ చేసి " ఏపీ ఎక్సైజ్ సురక్షా " యాప్ పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోనులోని ప్లే స్టోర్ కు వెళ్ళి " ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఇన్స్టాల్ చేశాక రెండు ఎంపికలు కనిపిస్తాయని ఒకటి వినియోగదారులు కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వాహకుల కోసమని చెప్పారు. వినియోగదారుడు ఐఎంఎల్ బాటిల్పై వున్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి..ఆ తర్వాత తమ ప్రొడక్టును ఎంపిక చేయగానే మద్యం బాటిల్పై ఉన్న నెంబరు, ఎక్కడ తయారైంది? ఎటు నుంచి వచ్చింది? బ్రాండ్ పేరు, ధర వివరాలన్నీ స్క్రీన్పై డిస్ప్లే అవుతుందని.. ఒకవేళ నకిలీ మద్యం అయితే 'డిటైల్స్ నాట్ ఫౌండ్' అని కనిపిస్తుందన్నారు. ఇకపై మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహలు వదంతులు సృష్టించలేరని.. ప్రభుత్వం డిపార్ట్మెంట్ పై అబద్ధాలు ప్రచారం చేసే అవకాశాలు ఉండవు ఈ "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అసలు మద్యం కొనుగోలు చేయాలిన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.




## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ 2.0 పై ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ 2.0 ర్యాలీ కార్యక్రమాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ భావన జండా ఊపి ప్రారంభించారు. జీఎస్టీ నూతన సంస్కరణలతో వస్త్రంగా సేవలలో అనేక వెసులపాటు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైద్యం విద్యలకు సంబందించి ఉత్పత్తులపై భారీ ఊరట లభించింది అన్నారు. సంబంధించిన జిల్లా బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, డిటిఓ పరంధామరెడ్డి, వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## జీవన ఎరువులతో అధిక దిగుబడులు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జీవన ఎరువులు ఉపయోగించడం వలన రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చని బాపట్ల ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ కె. అచ్యుతరాజు అన్నారు. తోటవారిపాలెం గ్రామం లోని రైతు సేవా కేంద్రం వద్ద ఆచార్య రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జీవన ఎరువుల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతరాజు మాట్లాడుతూ జీవన ఎరువులు వాడటం వల్ల పంటలో నత్రజని మరియు పొటాషియం శాతాన్ని పెంచవచ్చని మరియు రసాయన ఎరువులు లేకుండా మొక్కకు పోషకాలను అందించవచ్చని తెలిపారు.జీవన ఎరువులు కావలసిన రైతులు ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యన్.ఎస్. కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.

# పత్తేపురంలో దుర్భర రహదారి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్ల ముడుపు పంచాయతీలోని, పత్తేపురం, బురదమయం, పిచ్చి మొక్కలతో నరకమని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పత్తేపురం, గ్రామంలో రోడ్డు దుస్థితిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పూర్తిగా బురదమయమై, చిల్ల చెట్లు, పొదలతో కప్పబడి ఉండటంతో ఆమార్గంలో నడవాలంటే నరకం కనిపిస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. బురదమయం, పొదలతో ఇబ్బం దులు: పత్తేపురం గ్రామంలోని రోడ్డు చిన్నపాటి వర్షం పడినా పూర్తిగా బురదగా మారి, ప్రయా ణానికి ఆటంకం కలిగిస్తోంది. బురద కారణంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు, వివిధ రకాల పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇవి రోడ్డు మార్గాన్ని మరింత సంక్లిష్టం చేయడంతోపాటు, చీకటి పడిన తర్వాత విష కీటకాల బెడదనుపెంచుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. విద్యార్థులు, వృద్ధులు ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటేభయపడుతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యం.......

ఈ సమస్యపై అనేకసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిని శు భ్రం చేసి, పిచ్చి మొక్కలనుతొలగించడంలో పంచా యతీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### తాత్కాలిక పరిష్కారం కోసం ప్రజల విజ్ఞప్తి....

బురద సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి సమయం పట్టినప్పటికీ, ప్రస్తుతానికి తాత్కాలి కం గానైనా రోడ్డుపై మొరం మట్టిని తోలించి, రాకపో కలకు అనువుగా మార్చాలని పత్తేపురం గ్రామ



ప్రజలు పంచాయతీ అధికారులను, మండల ప్రజా ప్రతినిధులను కోరుకుంటున్నారు. తక్షణమే స్పంది ంచి, మొరంమట్టి తోలి బురదలేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే చిల్ల చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమయానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు

- ఉదయం ఆలస్యం, సాయంత్రం చీకట్లో చిన్నారుల భవిష్యత్తు సవాళ్లలో
- విద్యార్థుల చదువుకు అడ్డంకి వెంటనే సమయానికి బస్సు సర్వీస్ అవసరం
- ఇబ్బందులు పడుతున్న వీరభద్రాపురం పాఠశాల విద్యార్థులు
- విద్యార్థుల భద్రత, చదువు పరిరక్షణ కోసం తక్షణమే చర్య తీసుకోవాలి
- ఆర్టీసీ వెంటనే స్పందించాలి

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యను అభ్యసిస్తున్న గ్రామాల విద్యార్థు లకు సమయానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనిగిరి వయా వంగపాడు – కృష్ణాపురం – వీరభద్ర పురం – పామూరు మార్గంలో నడుస్తున్న ఆర్టీసీ బస్సు పాఠశాల సమయాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారు.జూన్‌లో పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృష్ణాపురం బస్సు సర్వీసును ప్రారంభించాలని కనిగిరి ఆర్టీసీ మేనేజర్ ను కోరారు. వెంటనే అప్పుడు బస్సుని నెలకొ ల్పారు. అయితే గత పది రోజులుగా ఉదయం కృష్ణాపురం నుండి వీరభద్రాపురం పాఠశాల వద్దకు బస్సు 9:15 గంటలకు, సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వెళ్ళే బస్సు 6 గంటలకు మాత్రమే వస్తుంది.విద్యార్థులు ప్రతిరోజూ బస్సుపై ఆధారపడి పాఠశాలకు వెళుతున్నారు. ఉదయం ఆలస్యంగా బస్సు రావడం వల్ల తరగతిలో ఆలస్యంగా చేరడం సాయంత్రం ఆలస్యం కావడం వల్ల ఇంటికి చేరడం సరిగా కావడం లేదు. పాఠశాల ఉపాధ్యాయులు సమస్యను గుర్తించి కనిగిరి ఆర్టీసీ డిపో యాజమాన్యానికి లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించారు. అయినప్పటికీ కనిగిరి ఆర్టీసీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు.విద్యార్థుల ప్రయోజనార్థం కృష్ణాపురం–పామూరు బస్సు సర్వీస్‌ను ఉదయం 8 గంటలకు పాఠశాల వద్దకు, సాయంత్రం 5 గంటలకు తిరిగి బయలుదేరేలా మార్చి వెంటనే ప్రారంభించాలి అని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు కోరుతున్నారు.



## సాయిబాబా దేవస్థానంలో అఖండ జ్యోతి ప్రజ్వలన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయి బాబా దేవస్థానంలో గురువారం శ్రీ శ్రీ శ్రీ సిద్ద యోగిని గురు మాతాజీ ఆద్వర్యంలో సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞం, అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై 49 రోజులు 7 వారాల పాటు సాయి సచ్చరిత్ర పారాయణ కొనసాగుతుంది. దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, పరమేశ్వరి దంపతులు సాయిబాబాకు పూజలు నిర్వహించి పారాయణ మహాయజ్ఞం ప్రారంభించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు కుం దురు తిరుపతి రెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్ప రపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, వీసీ రామశాస్త్రి, శ్రీ రాం మురళి, అంగులూరి చెంచులు, కమిటీ సభ్యులు బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, దామిరెడ్డి నాగేంద్ర రెడ్డి, టీవి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కదిరి బాబురావు కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో 2021 సంవత్సరం బ్యాచ్ వ్యవసాయ డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ముందుగా విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాం డెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కదిరిపా ర్థసారథి మాట్లాడుతూ ముందుగా నాలుగు సంవత్స రాలు వ్యవసాయ విద్యను విజయవంతంగా అభ్యసి ంచి మంచిప్రతిభ కనబరచి వ్యవసాయడిగ్రీ పట్టాలు అందుకుంటున్న విద్యార్థులకు అభినందన శు భాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ సంద ర్భంగా మారుమూల ప్రాంతంలో వ్యవసాయ ఉద్యా న కళాశాలలు స్థాపించి విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించి నాణ్యమైన విద్యను భోదిస్తున్నట్లు రాష్ట్రస్థాయిలో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు అందుకు క్రమశిక్షణ కలిగిన విద్యార్థుల పట్టుదల నైపుణ్యం అదేవిధంగా మంచిప్రతిభ కనబరచేలా విద్యార్థులను తీర్చిదిద్ది మంచి విద్యను భోదిస్తున్న ఉపాధ్యాయుల కృషి అని అంతేకాకుండా విద్యార్థులకు సంభందించి ఎటు వంటి సమస్యలు లేకుండా వసతులు కల్పిస్తున్నట్లు విద్యార్థులకు మంచివిద్య,హాస్టల్ వసతి ,సువిశాల క్రీడామైదానం, అత్యాధునిక సాంకేతికత గల ల్యాబ్‌లు, అందుబాటులో పంటల ప్రయోగాలకు భూమి ఇతర వసతులు కల్పించినట్లు కదిరిపార్థసా రథి అన్నారు. అనంతరం వ్యవసాయ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీపట్టాలు అందజేసి విద్యా ర్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపి డిగ్రీ గ్రాడ్యుయేట్ పూర్తిచేసి సర్టిఫికెట్లు అందుకున్న విద్యా ర్థులు ఉన్నతస్థాయిలో రాణించి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని పార్థసారథి అన్నారు.ఈకార్యక్రమంలో కదిరిపార్థసారథి, డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, కెనరా బ్యాంకు కనిగిరిశాఖ అధికారులు సుధీర్ కుమార్, విజయలక్ష్మి,అధ్యాపకులు, కెవియన్‌ఎల్ ప్లస్ కళాశాల సిబ్బంది, గ్రామస్థులు విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.